# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది. 19-06-2007 వ మంగళవారము ఉదయం గం.10.30 ని॥లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయవాడ, తేది: 11-06-2007.

సెక్రటరీ ఇన్‌ఛార్జి, విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

**1/63-** ది.27-04-07 శుక్రవారము ఉదయం గం.10.30 ని॥లకు; ది.28-04-07 శనివారము మధ్యాహ్నం గం.2.30 ని॥లకు మరియు ది.02-05-07 బుధవారము మధ్యాహ్నం గం.2.30 ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/64-** విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

**3/65-** విజయవాడ నగరము నందు బి.ఆర్.టి.ఎస్., కారిడార్ ఏర్పాటు చేయు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వము వారి పరిశీలనలో ఉండి అనుమతి మంజూరు అవకాశమున్నందున సదరు బి.ఆర్.టి.యస్. కారిడార్‌కు డిపోగానూ మరియు టర్మినల్ స్టేషన్‌గానూ ప్రస్తుతము ఖాళీగా యున్న య. 4.28 సెంట్లు గల భవానీపురం లారీ స్టాండును ఉపయోగించుటకు ఆమోదము కొరకై కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.జి1-10420/2002).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.7, తేది: 27-04-2007 నందు వాయిదా వేయడమైనది)

**4/66 -** శ్రీ టి.రాంబాబు, జనరల్ మేనేజర్, కేసినేని టూర్స్ అండ్ ట్రావెల్స్ వారు ఆచార్య రంగా నగర్ యొక్క మెయిన్ రోడ్డు నందలి డోర్ నెం.40-9-45 నుండి నలందా స్కూలు వరకు గల రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నదనియు; బ్యాంక్ కాలనీ నుండి నలందా స్కూలుకు పోవు రోడ్డు వాహనములతో రద్దీగా ఉండుననియు; రోడ్డు ప్రామాణిక విలువల ప్రకారము సి.సి. రోడ్డు వేయవలసిన అవసరము ఉన్నదనియు; సదరు సి.సి.రోడ్డు వేయుటకు అగు ఖర్చు రూ.7,44,000/- తాము భరించగలమనియు మరియు అందులకుగాను ఆ రోడ్డునకు అనగా డోర్ నెం.40-9-45 నుండి నలందా స్కూలు వరకు గల రోడ్డునకు ''శ్రీ కేసినేని వెంకయ్య రోడ్డు'' గా నామకరణం చేయవలసినదిగా కమీషనర్ గారిని తమ లేఖలో కోరియున్నారు.

ఈ విషయమై కౌన్సిల్ వారి ముందుంచడమేమనగా ఆచార్య రంగా నగర్ డోర్ నెం.40-9-45 నుండి నలందా స్కూలు వరకు గల రోడ్డు నందు రద్దీ ఎక్కువగా ఉండుట వలన ఈ రోడ్‌ను సి.సి. రోడ్డుగా మార్చినట్లయితే ప్రజలకు చాలా ప్రయోజనకరంగా ఉండును. కావున సి.సి.రోడ్డునకు అగు ఖర్చు రూ.7,44,000/-లు కేసినేని టూర్స్ అండ్ ట్రావెల్స్ వారు భరించుటకు సమ్మతి తెలిపినందున సదరు రోడ్డుకు ''శ్రీ కేసినేని వెంకయ్య రోడ్'' గా నామకరణము చేయు విషయమై తగు నిర్ణయము తీసుకొనుటకు గాను కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.జి2-71724/2006).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.9, తేది: 27-04-2007 నందు వాయిదా వేయడమైనది)

**5/67 -** మోటారు రంగానికి కేంద్రమైన విజయవాడ నగరములో ఆసియాలోనే పేరెన్నికగన్న ఆటోనగర్ ఉన్నదనియూ, మరియు విజయవాడ నగరములో రవాణా రంగానికి క్రిష్ణలంక కేంద్ర బిందువు అయి వున్నందువలన ఈ ప్రాంతములో డ్రైయివర్లు, క్లీనర్లు, ఓనర్లు ఎక్కువగా నివశించుచున్నారనియూ, మరీ ముఖ్యముగా 14వ డివిజన్ నందు అధిక శాతము లారీ వర్కర్లు వున్నారనియూ, సదరు లారీ వర్కర్లు యింతకు ముందు లారీలను ఎన్.హెచ్.-5 ఫీడర్ రోడ్డులో నిలుపుచుండుట జరిగేదనియూ, ఫీడరు రోడ్డులో గడ్డర్లు వేయుట వలన లారీలను నిలుపుచేయుటకు వీలులేక యిబ్బందికరముగా వున్నందున పై ప్రాంతములో నివశించుచున్న లారీ

డ్రైయివర్లు మరియు క్లీనర్లు డ్యూటీలు మారునపుడు కొంత సమయము లారీలు నిలుపుకొనుటకు వీలుగా రామలింగేశ్వర నగర్‌లోని పాత డంపింగ్ యార్డులో అవకాశము కల్పించవలసినదిగా కోరుచూయున్న **14**వ డివిజన్ కార్పోరేటర్ గారైన శ్రీ యు.బహదూర్ గారి ప్రతిపాదననూ అందుపై ఆఫీసు వారి రిమార్కులు కోరుచూయున్న నెం.**566**, ది.**8-2-2007**న గల కౌన్సిల్ వారి తీర్మానమును చదవడమైనది.

అందుపై రామలింగేశ్వర నగర్, ఆర్.యస్.నెం.**54/5** నందు గల బరియల్ గ్రౌండ్‌కు ఆనుకొని య. **0.50** సెంట్ల స్థలమును లారీలు మరియు భారీ వాహనములను టెంపరరీగా పార్కింగ్ చేసుకొనుటకు గాను కేటాయించవచ్చుననెడి ఆఫీసు సూచనను తగు నిర్ణయము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(**ఆర్.సి.జి2-66367/2006**).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**12**, తేది: **27-04-2007** నందు వాయిదా వేయడమైనది)

**6/68-** ముత్యాలంపాడు శ్రీనగర్ కాలనీ వాసుల సంక్షేమ సంఘం (RWA) సెక్రటరీ శ్రీ కె.జి.రామారావు గారు వారి సంఘం కొరకు ఆఫీసు వసతి ఏర్పాటు చేయతలచి, శ్రీనగర్ కాలనీ మొదటి రోడ్డులో గల యింటి నెం.**21-10-76**బి గల రేకుల షెడ్డుకు పడమర వైపున గల ఖాళీ స్థలము కేటాయించవలసినదిగా మునిసిపల్ కమీషనర్ వారిని కోరియున్నారు.

అందుపై సదరు స్థలము తనిఖీచేసి పరిశీలించగా, సదరు స్థలము సర్వే నెం.**144** యింటి నెం.**21-10-76**బి పడమర వైపు శ్రీనగర్ కాలనీ మొదటి రోడ్డుకు ఆనుకొని యున్నది. సుమారు **75** చ.గ.లు సదరు స్థలము రోడ్డు వేయగా మిగిలిన స్థలముగా గుర్తించడమైనది. చుట్టు ప్రక్కల వారి నుండి మరియు యితరుల నుండి ఆక్రమణ కాకుండా ఉండేందుకుగాను మరియు ఈ స్థలములో ప్రస్తుతము ప్రజోపయోగమైన ప్రతిపాదన కార్పొరేషన్ తరపున లేనందున శ్రీ నగర్ కాలనీ వాసుల అర్జీ మేరకు, వారి సంక్షేమ సంఘం యొక్క ఆఫీసు వసతి ఏర్పాటు చేసుకొనుటకు సరిపడు సుమారు **37** చ.గ.లు (**17'x 20'**) స్థలమును కార్పొరేషన్ వారు విధించిన షరతులకు లోబడి వారి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకొను విషయములో కౌన్సిల్ వారి అభిప్రాయము కొరకు కౌన్సిల్ ముందుంచడమైనది.
(**ఆర్.సి.జి1-20125/2007**).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**58**, తేది: **02-05-07** నందు తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది)

**7/69-** స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.**3**, తేది: **13-4-2007**ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సి.వి.ఆర్. కాంప్లెక్స్ నందు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.**324**, తేది: **26-7-2001** ప్రకారము షెడ్యూలు తెగల వారికి షాపు నెంబర్లు: **14, 29** మరియు **43** రిజర్వు చేయబడినవి.

గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.ఎం.యస్. నెం.**253** ఎం.ఎ., తేది: **2-4-1993** ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ కాంప్లెక్స్‌లలో **6%** షాపులను షెడ్యూలు కులముల వారికి కేటాయించి ఏ విధమైన గుడ్‌విల్ గాని సెక్యూరిటీ డిపాజిట్ స్వీకరించకుండా చదరపు అడుగునకు రూ.**2.50**పై.లకు షాపులను కేటాయించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

ఆంధ్రప్రదేశ్ హై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము డబ్ల్యు.పి.యం.పి. నెం.**26643/2002** మరియు డబ్ల్యు.పి.యం.పి. నెం.**21134/2002** నందు కాళేశ్వర రావు జనరల్ మార్కెట్ నందు షాపులు షెడ్యూలు తెగల వారికి జి.ఓ.ఎం.యస్. నెం.**253** ఎం.ఎ., తేది:**2-4-1993** ప్రకారము రిజర్వు చేయబడి వారికే కేటాయించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

ఆంధ్రప్రదేశ్ హై కోర్టు నందు డబ్ల్యు పి.యం.పి. నెం.**9349/2003** మరియు డబ్ల్యు.పి.యం.పి. నెం.**7162/2003** నందు సి.వి.ఆర్. మరియు దర్శిపేట కాంప్లెక్స్‌ల నందు షాపులు షెడ్యూలు తెగల వారికి రిజర్వు చేయబడి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము తమకు కేటాయించవలసినదిగా దాఖలు చేసిన పిటీషను నందు కూడా ప్రస్తుత దరఖాస్తుదారులు ముగ్గురు వాదులై వున్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ గారు తమ లేఖ నెం.ఆర్.సి.ఎ**1-290/2004**, తేది: **11-8-2004** ద్వారా షెడ్యూలు తెగల వారికి కె.జి.మార్కెట్ మరియు సి.వి.ఆర్. కాంప్లెక్స్‌ల నందు రిజర్వు చేయబడిన షాపులను గవర్నమెంటు వారి ఉత్తర్వులు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి సూచన ప్రకారము కేటాయించవలసినదిగా **12** మంది మహిళల జాబితాను

పంపడమైనది. సదరు జాబితా నందు కూడా ప్రస్తుత దరఖాస్తుదారుల పేర్లు ఉన్నవి.

కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ గారి రిమైండర్ లేఖ నెం.ఆర్.సి.ఎ1-290/2004, తేది: 24-1-2005 ద్వారా షెడ్యూలు తెగల వారికి కె.జి.మార్కెట్ మరియు సి.వి.ఆర్. కాంప్లెక్స్ నందు రిజర్వు చేయబడిన షాపులను గవర్నమెంటు వారి ఉత్తర్వులు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి సూచన ప్రకారము ఈ ఆఫీసు వారిచే పంపబడిన జాబితా నుండి కేటాయించవలసినదిగా కోరడమైనది.

9 మందికి కె.జి.మార్కెట్టు నందు మరియు ముగ్గురుకి సి.వి.ఆర్. కాంప్లెక్స్ నందు షాపులు కేటాయించవలసి యున్నది. ది.28-3-2007న అదనపు కమీషనర్ (రెవిన్యూ) గారి ఛాంబరు నందు సి.వి.ఆర్. కాంప్లెక్స్‌లోని మూడు షాపులకు లాటరీ నిర్వహించడమైనది. సదరు వివరములు ఈ దిగువన పేర్కొనబడినవి :

| షాపు నెం. | లీజుదారుని పేరు | షాపు విస్తీర్ణం చ.అడుగునకు | చ.అడుగునకు రేటు | నెలసరి అద్దె రూ. |
|---|---|---|---|---|
| 14 | శ్రీమతి బి.కోటి | 182 | రూ.2.50పై. | 455 |
| 29 | శ్రీమతి బి.ప్రమీల | 192 | రూ.2.50పై. | 480 |
| 43 | శ్రీమతి బాలమ్మ | 182 | రూ.2.50పై. | 455 |

కావున, సదరు సి.వి.ఆర్.కాంప్లెక్స్‌లోని సదరు మూడు షాపులను ఎస్.టి.మహిళలకు మూడు సంవత్సరములపాటు పైన పేర్కొనిన విధముగా లీజుకిచ్చు విషయములో తగు నిర్ణయం కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.3, తేది: 13-4-2007 నందు ప్రతిపాదన తిరస్కరించుచూ యస్.టి. మహిళల మధ్య ఓపెన్ ఆక్షన్ ద్వారా షాపుల లీజును కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది.

కావున డిస్ట్రిక్టు కలెక్టరు గారి ఆదేశానుసారము మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము సదరు 3 షాపులను కలెక్టరు గారిచే పంపబడిన జాబితా నందు యస్.టి. మహిళలకు సి.వి.ఆర్.కాంప్లెక్స్ నందు కేటాయించవలసియున్నది.

కావున సి.వి.ఆర్. కాంప్లెక్స్ నందలి 3 షాపులను యస్.టి. మహిళలకు 3 సంవత్సరములపాటు పైన పేర్కొనిన విధముగా లీజుకిచ్చు విషయములో స్థాయీ సంఘము వారు చేసిన తీర్మానముపై తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎ7-6460/2001).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.59, తేది: 02-05-07 నందు తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది)

8/70 - స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.4, తేది: 13-4-2007ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అరండల్ మున్సిపల్ కాంప్లెక్స్ నందు షాపు నెం.40 ఖాళీగా వున్నది. సదరు షాపు నెం.40 వ్యాపారము చేసుకునేందుకు తమకు కేటాయించవలసినదిగా ముగ్గురు అర్జీలు దాఖలు చేసియున్నారు.

సదరు షాపునకు గుడ్‌విల్‌గా రూ.2 లక్షలు మరియు అద్దెగా చదరపు అడుగునకు రూ.15/-ల చొప్పున ఆఫీసు వారు ధర నిర్ణయించినారు. సదరు షాపు యొక్క విస్తీర్ణము 275 చదరపు అడుగులు.

ది.26-3-2007న అదనపు కమీషనర్ (రెవిన్యూ) గారి ఛాంబర్ నందు సంప్రదింపులు నిర్వహించడమైనది. సదరు సంప్రదింపులకు ముగ్గురు అర్జీదారులు హాజరై ఈ క్రింది విధముగా గుడ్‌విల్‌ను ఆఫర్ యిచ్చినారు :

| వరుస నెం. | అర్జీదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ | షాపు యొక్క విస్తీర్ణము | చదరపు అడుగునకు రేటు | ఆఫర్ చేసిన గుడ్‌విల్ రూ. |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీ వెన్నెం రత్నారావు | 2 లక్షలు | 275 చ.అ. | 15/- | 4,85,000/- |
| 2. | శ్రీ ఎ.ఎస్.ఈశ్వర రావు | 2 లక్షలు | 275 చ.అ. | 15/- | 4,80,000/- |
| 3. | శ్రీ టి.వి.గురునాథ రావు | 2 లక్షలు | 275 చ.అ. | 15/- | 3,65,000/- |

వరుస నెం.1 శ్రీ వెన్నెం రత్నారావు గారు మిగిలిన వారికన్నా అత్యధికంగా రూ.4,85,000/- (అక్షరాల నాలుగు లక్షల ఎనభై ఐదు వేలు) మాత్రమే గుడ్‌విల్ ఆఫర్ యిచ్చినారు. గుడ్‌విల్ గా రూ.4,85,000/-లు మరియు రూ.24,750/-లు సెక్యూరిటీ డిపాజిట్‌గా డి.డి.రూపములో చెల్లించియున్నారు. అందుపై అరండల్ మున్సిపల్ కాంప్లెక్స్‌లోని షాపు నెం.40ను 3 సంవత్సరములపాటు హెచ్చు పాటదారు శ్రీ వెన్నెం రత్నారావు గారికి లీజుకిచ్చు విషయములో తగు నిర్ణయం కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

అందుపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.4, తేది: 13-4-2007 నందు ప్రతిపాదన తిరస్కరించుచూ షాపుల లీజును ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించవలసినదిగా తీర్మానించియున్నారు.

అందుపై తెలియచేయునది ఏమనగా సదరు షాపు నెం.40 అరండల్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు శ్రీ కె.అశోక్ కుమార్ గారికి ది.1-9-99వ సంవత్సరములో లీజుకివ్వడమైనది. సదరు లీజుదారుడు అద్దె చెల్లించక 2001 జనవరి సంవత్సరము నుండి పరారీలో ఉన్నాడు. సదరు షాపును విజయవాడ నగరపాలక సంస్థ స్వాధీనపరుకొనడమైనది. సదరు షాపు నెం.40ను రూ.75,000/-లకు గుడ్‌విల్‌గాను మరియు రూ.3,500/-లు నెలసరి అద్దెకు లీజుకివ్వవలసినదిగా శ్రీ సిహెచ్.ఫ్రాన్సిస్ గారు ది.21-2-2007న అర్జీ దాఖలు చేసియున్నారు. తదనంతరము సంప్రదింపులు నిర్వహించగా ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ రూ.2,00,000/-లకన్నా అదనముగా రూ.2,85,000/-లు వచ్చియున్నది. ఇది ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్‌పై షుమారుగా 143% అధికము.

కావున అరండల్ మున్సిపల్ కాంప్లెక్స్ నందు సదరు షాపు నెం.40ను అత్యధిక గుడ్‌విల్ రూ.4,85,000/-లకు పాడిన శ్రీ వెన్నెం రత్నారావు గారికి నెలకు రూ.4,125/-లు అద్దెపై 3 సంవత్సరముల పాటు లీజుకిచ్చు విషయములో స్థాయీ సంఘము వారు చేసిన తీర్మానముపై తగు నిర్ణయం చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎ7-17179/2007).
(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.60, తేది: 02-05-07 నందు తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది)

వాయిదా వేయబడిన కౌన్సిల్ వారి 60వ పై ఆఫీసు ప్రతిపాదనకు అనుబంధముగా ఈ క్రింది ప్రతిపాదనను సమీక్షించి తగు నిర్ణయము తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

<u>ది.27-04-2007న కౌన్సిల్ ప్రతిపాదన నెం.60కి అనుబంధ ప్రియాంబులు</u>

కౌన్సిల్ వారి తీర్మానము నెం.6, ది.27-04-2007ను చదవడమైనది. సదరు తీర్మానము నందు డా॥ దమ్మాలపాటి రామారావు షాపింగ్ కాంప్లెక్స్‌లోని వివిధ షాపులకు ప్రస్తుతము దరఖాస్తుదారులను రిజర్వు చేస్తూ ఓపెన్ ఆక్షన్ నిర్వర్తించి రిజర్వు చేసిన ఆఫర్ కంటే హెచ్చుపాట వచ్చినచో పాటదారునకు షాపులు కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది. సదరు తీర్మానము ప్రకారము ఎ.యం.సి. కాంప్లెక్స్ నందు షాపు నెం.40ను కూడా సమయము కలసివచ్చునని మరియు విజయవాడ నగరపాలక సంస్థకు అధిక ఆదాయము సమకూర్చగలదని ఓపెన్ ఆక్షన్ నందు కలపడమైనది.

స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.4, తేది: 13-4-2007 మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.6, తేది: 27-4-2007 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని వివిధ షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఖాళీగా ఉన్న షాపులను కేటాయించుటకు ఈ ఆఫీసు వారి టెండర్-కం-బహిరంగ వేలము నోటీసు ఆర్.సి.ఎ7-25410/2002, తేది: 8-5-2007 ద్వారా వార్తా దిన పత్రిక యందు ప్రకటన యివ్వడమైనది.

సదరు ప్రకటన ప్రకారము ది.19-05-2007 వాడు టెండర్-కం-బహిరంగ వేలము నిర్వహించ బడినది. ఎ.ఎం.సి. షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెం.40కు ముగ్గురు టెండరుదారులు టెండర్లను కొనుగోలు చేసియున్నారు. అందులో ఒకరు మాత్రమే టెండరును దాఖలు చేసియున్నారు. ఓపెన్ ఆక్షన్ నందు ఇద్దరు

టెండరుదారులు పాల్గొనడమైనది. సదరు వివరములు ఈ క్రింది విధముగా తెలుపబడినవి.

| వరుస నెం. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ (రూ.లలో) | ఓపెన్ ఆక్షన్ నందు ఆఫరు చేసిన రేటు (రూ.లలో) | టెండరు నందు నమోదు చేసిన రేటు వివరము (రూ.లలో) |
|---|---|---|---|---|
| 1. | శ్రీ యస్.మహమ్మద్ ఆలీ | 4,85,000 | 4,90,000 | 6,16,116 |
| 2. | శ్రీ కె. రామకృష్ణ | 4,85,000 | -- | -- |

పై పాల్గొనిన యిద్దరు టెండరుదార్లలో శ్రీ కె.రామకృష్ణ గారు ఓపెన్ ఆక్షన్ నందు పాల్గొని ఏ విధమైన ఆఫరు యివ్వకుండా పాట నుండి వైదొలగినారు. కావున వరుస నెం.1 శ్రీ యస్.మహమ్మద్ ఆలీ గారు అత్యధికముగా రూ.6,16,116/-లకు గుడ్‌విల్ ఆఫర్ చేసియున్నారు. యిది ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ కన్నా రూ.1,31,116/-లు అధికము సదరు షాపు యొక్క విస్తీర్ణము 275 చ.అ.

శ్రీ వెన్నెం రత్నారావు గారు రూ.4,85,000/-లకు సదరు షాపు నెం.40 ఎ.ఎం.సి. కాంప్లెక్స్‌కు ఆఫరు చేసిన దానిని రద్దుపరచి సదరు చెల్లించిన సొమ్ము మొత్తము (రూ.4,85,000/- + 24,750/- = 5,09,750/-) శ్రీ వెన్నెం రత్నారావు గారికి వాపసు యిచ్చుటకుగాను మరియు ఎ.ఎం.సి. షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెం.40 శ్రీ యస్.మహమ్మద్ ఆలీ గారికి 3 సంవత్సరములపాటు నెలకు రూ.4,125/-లు అద్దెపై లీజుకిచ్చు విషయములో తగు నిర్ణయము చేయవలసినదిగాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎ7-17179/2007).

9/71 - శ్రీ బి.రఘురామయ్య సుందర టెక్స్‌టైల్స్ ప్రొద్దుటూరు వారి దరఖాస్తులో విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన న్యూ కాళేశ్వర రావు జనరల్ మార్కెట్‌లోని మొదటి అంతస్తు నందు గల బ్లాకు నెం.1 మరియు 2లలో 3000 చ.అ. విస్తీర్ణము కలిగిన కార్పెట్ ఏరియాను రూ.4,00,000/-లు గుడ్‌విల్ మరియు చ.అ. ఒక్కింటికి నెలకు రూ.8/-లు చొప్పున అద్దెపై 3 సం.ముల లీజు కాలములో కేటాయించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచగా సదరు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.435, ది.15-03-2007 ప్రకారము దరఖాస్తుదారునితో నెగోషియేషన్స్ చేసిన తదుపరి నిర్ణయము కొరకు తదుపరి సమావేశము ముందుంచవలసి నదిగా తీర్మానించియున్నారు.

అందుపై ది.15-3-2007 శ్రీ చిట్టూరి రవి కుమార్ గారు పై బ్లాకులకు గుడ్‌విల్ క్రింద రూ.5,00,000/-లు మరియు చ.అ. ఒక్కింటికి నెలకు రూ.8.50 పైసలు చెల్లించగలననియూ కనుక తనకు కేటాయించమని కోరుతూ వచ్చిన దరఖాస్తుపై శ్రీ చిట్టూరి రవి కుమార్ గారిని సెల్‌ఫోన్ ద్వారా సంప్రదింపులకు ఆహ్వానించగా సదరు చిట్టూరి రవి కుమార్ గారు సదరు కాంప్లెక్స్‌కు వాస్తు సరిగా లేదని వ్యాపార యోగ్యముగా లేదని కనుక బ్లాకులలో వ్యాపారము చేసే ఉద్దేశ్యమును మార్చుకున్నానని సంప్రదింపులకు వచ్చుటకు నిరాకరించినారు.

శ్రీ బి.రఘురామయ్య, సుందర టెక్స్‌టైల్స్, ప్రొద్దుటూరు వారిని సెల్‌ఫోన్ ద్వారా సంప్రదింపులకు ఆహ్వానించగా సదరు గుడ్‌విల్ క్రింద రూ.4,00,000/-లు చ.అ. ఒక్కింటికి నెలకు రూ.8/-లు చొప్పున వ్యాపారము నిర్వహించుటకు సిద్దముగా వున్నానని గుడ్‌విల్ రూ.4,00,000/-ల కంటే ఎక్కువ చెల్లించలేనని తెలిపివున్నారు.

సదరు విషయమును స్థాయీ సంఘము వారి ముందుంచగా స్థాయీ సంఘము వారు వారి తీర్మానము నెం.2, తేది: 13-4-2007 నందు ప్రతిపాదనను తిరస్కరించుచూ షాపుల లీజును ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించవలసినదిగా తీర్మానించినారు. అందుపై కౌన్సిల్ వారికి తెలియజేయునది ఏమనగా శ్రీ బి.రఘు రామయ్య, సుందర్ టెక్స్‌టైల్స్ ప్రొద్దుటూరు గారికి ప్రస్తుతము ఖాళీగావున్న బ్లాకు నెం.1 మరియు 2లలో 3000 చ.అ. విస్తీర్ణము కలిగిన కార్పెట్ ఏరియాను రూ.4,00,000/-లు గుడ్‌విల్ మరియు చ.అ. ఒక్కింటికి రూ.8/-లు చొప్పున అద్దెపై 3 సంవత్సరముల కాలము లీజుకు కేటాయించుటకు ఈ క్రింది కారణముల దృష్ట్యా సదరు స్థాయీ సంఘము వారి తీర్మానము పునః పరిశీలన చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న

ఆఫీసు సూచన చదవటమైనది.

1. కాళేశ్వర రావు జనరల్ మార్కెట్ నూతన కాంప్లెక్స్ నిర్మించినప్పటి నుండి మొదటి అంతస్తులోని షాపులు అన్నియూ ఖాళీగా యున్నవి.
2. సదరు షాపులను భర్తీ చేయుటకు ది.6-1-04, 20-1-04, 20-2-04, 20-7-04, 4-3-05, 18-2-06, 4-7-06 మరియు 14-11-06న టెండరు-కం- ఓపెన్ ఆక్షన్ పెట్టినప్పటికినీ షాపులు నిండలేదు.
3. సదరు షాపులు నిండక పోవుటచే కార్పొరేషన్‌కు కాంప్లెక్స్‌లపై రావలసిన ఆదాయము రావటము లేదు.
4. షెడ్యూలు కులములు మరియు షెడ్యూలు తెగల వారు ఆక్షన్‌లో తీసుకొన్న షాపులు కూడా మిగతా షాపులు భర్తీ కానిచో వారికి వ్యాపారము ఉండదనే కారణముతో స్వాధీనము చేసుకొనుటకు నిరాకరించు చున్నారు.
5. సదరు పైన షాపులు ఖాళీగా ఉండుటచే అజమాయిషీ లేక అసాంఘిక శక్తులు చేరి పేకాట ధూమపానము మరియు ఇతర కార్యకలాపములకు నిలయముగా మారి మిగతా వ్యాపారస్తులకు అసౌకర్యము కలిగించుటయేగాక రాత్రి సమయములందు బాటసారులను బయపెట్టి వారిని దోపిడి చేయుచున్నట్లుగా కూడా సమాచారము పలు సార్లు న్యూస్ పేపర్లలో కూడా రావటం జరిగినది.

కావున పై విషయముల దృష్ట్యా సదరు షాపులను ఎలాట్ చేసిన యెడల కార్పొరేషన్‌కు ఆదాయము పెరిగి యిలాంటి కార్యక్రమములకు అవకాశము లేకుండా పోవును. (ఆర్.సి.ఎ4-3468/99).

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.61, తేది: 02-05-07 నందు తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది)

10/72 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అనధికార లే-అవుట్ ఏరియాలో భవన నిర్మాణములు అనుమతి మంజూరు చేయుటకు బెటర్‌మెంట్ ఛార్జీలు చ.మీ.నకు రూ.100/-లు 2005వ సం.ము నుండి యిప్పటి వరకూ వసూలు చేయుట జరుగుచున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి కాబడిన అనగా సుమారు 60 శాతము కంటే ఎక్కువ గల ప్లాటులలో నిర్మాణములు వచ్చిన అనధికార లే-అవుట్ ఏరియాలలో రోడ్లు మరియు యితర మౌళిక సదుపాయములు కల్పించవలసియున్నది. అందుకుగాను నగరపాలక సంస్థపై అదనపు భారము పడుచున్నది.

ఈ విషయమై 2004వ సం.ములో ఇంజనీరింగ్ విభాగము వారు రోడ్లు మరియు యితర మౌళిక సదుపాయములు కల్పించుటకు చ.మీ.నకు రూ.201/-లు ఎస్టిమేటు ప్రకారము ఖర్చు కాగలదని తెలుపగా అప్పటి కౌన్సిల్ వారు తీర్మానము నెం.100/506, తేది: 19-02-2005 నందు రూ.100/-లు వసూలు చేయుటకు తీర్మానించినారు. కాగా యిటీవల కాలములో మౌళిక సదుపాయములు కల్పించుటకు అవసరమగు మెటీరియల్ మరియు యితర వ్యయములు విపరీతముగా పెరిగిన దృష్ట్యా బెటర్‌మెంట్ ఛార్జీలు చ.మీ. రూ.200/-లు చొప్పున వసూలు చేయుటకు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-17157/2005).

11/73 - విజయవాడ నగరములో ప్రస్తుతము ప్రధాన సమస్యలలో నగరములో ఉత్పత్తి అగుచున్న చెత్తను (మునిసిపల్ సాలిడ్ వేస్ట్) ప్రజల ఆరోగ్యమునకు హానికలగకుండా ట్రీట్‌మెంట్ చేయుట, ఈ చెత్తను ఖాళీ ప్రదేశములలో వేయుట వలన వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం జరుగవచ్చును.

అందువలన MSW (M&H) 2000 మరియు CPHEEO మాన్యువల్ ప్రకారం చెత్తను (MSW) గృహముల నుండి తెచ్చి దానిని సరి అయిన సాంకేతిక పరిజ్ఞానముతో డిస్పోజ్ చేయుట. దీనికి M/s. Ramky Infra Pvt. Ltd., వారు ప్రాజెక్టు రిపోర్టు (DPR) ను తయారు చేసినారు. దీని అంచనా విలువ రూ.110.85 కోట్లు దీనిని జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ పథకము ద్వారా ఈ పనులను చేపట్టుటకు ప్రతిపాదించుట జరిగినది.

దీనిలో ముఖ్య అంశాలు :

1. ప్లాస్టిక్ బాస్కెట్స్, ట్రైసైకిల్స్, పుష్ కార్ట్స్ కొనుగోలు
2. డంపర్ బిన్స్ కొనుగోలు

3. డంపర్ ప్లేసర్ వాహనముల కొనుగోలు
4. ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నిర్మాణం
5. సైంటిఫిక్ లాండ్ ఫిల్లింగ్
6. వర్మి కంపోస్ట్‌ల నిర్మాణము
7. బయోమెథనైజేషన్ ప్లాంట్ నిర్మాణము
8. వెహికల్ డిపో కంప్యూటరైజేషన్
9. హెవీ మిషనరీ కొనుగోలు
10. వేస్ట్ నుండి పవర్ ఉత్పత్తి అభివృద్ధీకరణ

పై అంశములతో కూడిన మునిసిపల్ సాలిడ్ వేస్ట్ D.P.R. రూ.110.85 కోట్లకు తయారు చేయడమైనది. మరియు దీనిని G.O.I. వారు ఆమోదించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.(ఆర్.సి.ఇ9-13057/2007).

12/74- విజయవాడ నగరపాలక సంస్థ వారు 22 హైస్కూళ్లు, 15 అప్పర్ ప్రైమరీ మరియు 62 ఎలిమెంటరీ స్కూళ్లను నిర్వహించుచున్నది. ఈ స్కూళ్లకు వివిధ కేడర్‌లలో ప్రభుత్వముచే మంజూరు చేయబడిన మొత్తం పోస్టులు 889 కలవు.

ది.31-3-2007 నాటికి సదరు స్కూళ్లలో గల ఖాళీ టీచరుల పోస్టుల సంఖ్య 302గా వున్నది. జిల్లా పరిషత్ మున్సిపాలిటీ స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్లు 190 మంది మన కార్పొరేషన్ స్కూలునకు బదిలీ కోరుతూ మన కార్పొరేషన్ వారి ఆమోదమును కోరగా, కార్పొరేషన్ వారి ఆమోదము తీర్మానములతో ప్రభుత్వమునకు సిఫార్సు చేయడమైనది. ప్రభుత్వము వారు, సిఫార్సు చేయబడిన 190 మందిలో 16 మందికి బదిలీ ఉత్తర్వులు జారీ చేయగా వారు మన కార్పొరేషన్ స్కూలులలో విధులకు హాజరగుచున్నారు.

ది.1-1-2007 తేది నుండి ది.9-5-2007 తేది వరకు పై తరహాలో అందిన మరొక 32 మంది బదిలీ దరఖాస్తులను కూడా ప్రభుత్వమునకు, కార్పొరేషన్ వారి తీర్మానముతో సిఫార్సు చేయుటకు నిర్ణయించడమైనది.

కావున సదరు 32 మంది టీచరు (జతపర్చబడిన పట్టిక దాఖలా) బదిలీ దరఖాస్తులను ప్రభుత్వమునకు సిఫార్సు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె3-35968/03).

13/75- విజయవాడ నగరపాలక సంస్థ నందు అసిస్టెంటు కమీషనర్లుగా పనిచేయుచున్న శ్రీ పి.గోపాలరావు ది.28-02-2005న, శ్రీ యన్. శ్రీరామమూర్తి మరియు శ్రీ యం.జె.బి.పటేల్, అసిస్టెంట్ కమీషనర్లుగా ది.31-07-2006న పదవీ విరమణ చేసినందున ప్రస్తుతము సదరు మూడు అసిస్టెంటు కమీషనరు పోస్టులు ఖాళీలు ఏర్పడినందున, సదరు పోస్టులను భర్తీ చేయుటకు ప్రస్తుతము ఫీడరు కేటగిరి పోస్టులయిన అకౌంటెంటు / మేనేజరు / అడిషనల్ అకౌంటెంటు పోస్టులలో పని చేయు వ్యక్తులతో అసిస్టెంటు కమీషనరు పోస్టులను భర్తీ చేయవలసిన అవసరమువున్నది. శ్రీమతి బి.దమయంతి, అడిషనల్ అకౌంటెంట్‌గా పని చేయుచూ ది.28-02-2007న స్వచ్ఛంద పదవీ విరమణ చేసినారు. శ్రీ ఎ.మధుసూదనరావు, మేనేజరుగా, శ్రీ బి.పి.యస్.నాగరాజు అకౌంటెంటుగా పనిచేయుచున్నారు.

కావున, అసిస్టెంట్ కమీషనరు పోస్టులను భర్తీ చేయుటకుగాను ఫీడరు కేటగిరి అయిన మేనేజరు / అకౌంటెంట్ / అడిషనల్ అకౌంటెంటుతో కూడిన ఈ క్రింది ప్యానల్‌ను తయారు చేయడమైనది.

| వ.నెం. | ఉద్యోగి పేరు (సర్వశ్రీ) | హోదా | సదరు కేటగిరి నందు నియామకము | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | ఎ.మధుసూదనరావు | మేనేజరు | 02-01-2006 | |
| 2 | బి.పి.ఎస్.నాగరాజు | అకౌంటెంట్ | 01-07-2006 | |
| 3 | టి.రాంగోపాల్ | సూపరింటెండెంట్ | 29-10-1994 | అభియోగములు కలవు |

| వ. నెం. | ఉద్యోగి పేరు (సర్వశ్రీ) | హోదా | సదరు కేటగిరి నందు నియామకము | రిమార్కులు |
|---|---|---|---|---|
| 4 | బి.లలితాంబ | సూపరింటెండెంట్ | 29-10-1994 | అభియోగములు కలవు |
| 5 | ఎమ్.వి.పూర్ణచంద్రరావు | సూపరింటెండెంట్ | 23-11-1995 | అభియోగములు కలవు |
| 6 | పి.వి.శంకర్ | సూపరింటెండెంట్ | 23-11-1995 | ది.30-06-2007న పదవీ విరమణ |
| 7 | డి.నరశింహారావు | సూపరింటెండెంట్ | 20-12-1996 | |
| 8 | ఎమ్.వి.సుబ్బారావు | సూపరింటెండెంట్ | 19-12-1996 | |
| 9 | ఎ.నాగకుమారి | సూపరింటెండెంట్ | 14-07-1997 | |
| 10 | డి.ఐజాక్‌బాబు | సూపరింటెండెంట్ | 26-07-1997 | |
| 11 | ఎస్.ఎల్.మరియమ్మ | సూపరింటెండెంట్ | 22-08-2003 | |
| 12 | కె.రమాదేవి | సూపరింటెండెంట్ | 23-08-2003 | |

పై ప్యానల్ నందు పేర్కొన్న వ్యక్తులను అసిస్టెంటు కమీషనరు పోస్టు నందు ప్రమోషన్‌పై నియమించుటకు ప్రభుత్వము వారి అనుమతి కోరుటకునూ ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.(ఆర్.సి.సి1-5788/1993)

14/76 - విజయవాడ నగరపాలక సంస్థ నందు మూడు అసిస్టెంటు కమీషనరు పోస్టులు ఖాళీగా కలవు. శ్రీమతి బి.దమయంతి, అడిషనల్ అకౌంటెంట్‌గా పనిచేయుచూ ది.28-02-2007న స్వచ్ఛంద పదవీ విరమణ గావించినందున ఒక అడిషనల్ అకౌంటెంట్ పోస్టు ఖాళీగా కలదు. అసిస్టెంటు కమీషనరు పోస్టులందు సిబ్బందికి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పిదప మరియు అడిషనల్ పోస్టు ఖాళీని దృష్టిలో ఉంచుకొని, సూపరింటెండెంట్ పోస్టు సదరు పైన తెల్పిన పోస్టులకు ఫీడరు పోస్టు అయినందున ప్రస్తుతము సూపరింటెండెంట్లుగా పని చేయుచున్న వారి సీనియారిటీ ప్రాతిపదికగా మేనేజరు / అకౌంటెంటు / అడిషనల్ అకౌంటెంట్లు ప్యానల్‌ను ఈ క్రింద పేర్కొన్న విధముగా తయారు చేసి సదరు ప్యానల్‌ను కౌన్సిలు వారి ముందు సమర్పించటమైనది.

| వ. నెం. | ఉద్యోగి పేరు (సర్వశ్రీ) | హోదా | సంబంధిత హోదాలో చేరిన తేది | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | టి.రాంగోపాల్ | సూపరింటెండెంట్ | 29-10-1994 | అభియోగములు కలవు |
| 2 | బి.లలితాంబ | సూపరింటెండెంట్ | 29-10-1994 | అభియోగములు కలవు |
| 3 | ఎమ్.వి.పూర్ణచంద్రరావు | సూపరింటెండెంట్ | 23-11-1995 | అభియోగములు కలవు |
| 4 | పి.వి.శంకర్ | సూపరింటెండెంట్ | 23-11-1995 | 30-06-2007న పదవీ విరమణ |
| 5 | డి.నరశింహారావు | సూపరింటెండెంట్ | 20-12-1996 | |
| 6 | ఎమ్.వి.సుబ్బారావు | సూపరింటెండెంట్ | 19-12-1996 | |
| 7 | ఎ.నాగకుమారి | సూపరింటెండెంట్ | 14-07-1997 | |
| 8 | డి.ఐజాక్‌బాబు | సూపరింటెండెంట్ | 26-07-1997 | |
| 9 | ఎస్.ఎల్.మరియమ్మ | సూపరింటెండెంట్ | 22-08-2003 | |
| 10 | కె.రమాదేవి | సూపరింటెండెంట్ | 23-08-2003 | |
| 11 | జె.శారద | సూపరింటెండెంట్ | 22-08-2003 | |

పై ప్యానల్‌ను ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపుటకు గాను, కౌన్సిల్ వారి ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.(ఆర్.సి.సి1-2349/1993)

**15/77-** శ్రీ దోనేపూడి కాశీనాథ్ **23**వ డివిజన్ కార్పొరేటర్ వారి ప్రతిపాదన నందు కృష్ణలంక రాణిగారితోట ప్రాంతంలో వున్న నగరపాలక సంస్థ కమ్యూనిటీ హాలుని ప్రైవేట్ సంస్థలకు లీజుకు యివ్వడం రద్దుపరచి నగరపాలక సంస్థ ద్వారా నిర్వహణ చర్యలు చేపట్టాలని కోరినారు. అందుపై కౌన్సిల్ వారి తీర్మానము నందలి తీర్మానము నెం.**521**, ది.**6-01-2007** నందు ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించినారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము **2003** సంవత్సరము నుండి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోగల అన్ని కళ్యాణ మండపములు, కమ్యూనిటీ హాల్సు ప్రైవేటు వ్యక్తులకు లీజుకు యివ్వబడినవి. మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.**267**, తేది: **7-12-2006** ప్రకారము సదరు కళ్యాణ మండపము యొక్క లీజు కాలము ది.**16-06-2009** వరకు పొడిగించబడినది.

కావున సదరు విషయమును కౌన్సిల్ వారి సమాచారము మరియు తగు నిర్ణయము కొరకు వుంచుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎ**13-1231/2003**).

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ మరియు</u>
<u>శ్రీ జి.కోటేశ్వర రావు, **29**వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:</u>

**16/78-** జి.ఓ.**68** గురించి చర్చించి సరియైన నిర్ణయం తీసుకోవాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**29**, తేది: **28-04-07** నందు వాయిదా వేయడమైనది)

<u>శ్రీ దోనేపూడి శంకర్, **49**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

**17/79-** నగరంలో టైఫాయిడ్ జ్వర నిర్మూలనకు తగు చర్యలు గైకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**54**, తేది: **02-05-07** నందు తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది)

<u>శ్రీ చెరుకూరి కృష్ణకుమార్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>

18/80- 5వ డివిజన్‌లోని మాచవరం డౌన్‌లో గల కాటూరి వారి వీధి 33 అడుగులు కలదు. కాని ఈ రోడ్డు దక్షిణం ఏలూరు రోడ్డు వైపు 8 అడుగులు మాత్రమే యున్నది. ఈ రోడ్డు దేవబోయిన లక్ష్మి శారద, భర్త పాండు రంగారావు గారి ఇంటి వద్ద టర్నింగ్ చాలా చిన్నదిగా వున్నది. ఈ రోడ్డులో వారు కోరగా దేవబోయిన లక్ష్మి శారద గారు 28.5 చ.గజాల స్థలము రోడ్డుకి ఇవ్వటానికి సమ్మతించినారు. కావున ఆ స్థలంనకు రిజిస్ట్రేషన్ రేటు ఇప్పించవలసినదిగా వారు అడిగినారు. కావున వెంటనే ఆ డబ్బు చెల్లించి ఆ స్థలం ప్రజల ఉపయోగార్థం రోడ్డు వెడల్పు (టర్నింగ్) చేయించవలసినదిగా కోరుచు ప్రతిపాదించడమైనది.
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**55**, తేది: **02-05-07** నందు తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది)

19/81- 5వ డివిజన్‌లోని మారుతీనగర్, మాచవరం, మాచవరం డౌన్ ప్రాంతములో గల 5 మరియు 6 డివిజన్‌లకు వాటర్ చాలక ఇబ్బంది పడుచున్నారు. కావున ఈ ప్రాంతములో 3 లక్షల గ్యాలన్సు రిజర్వాయర్ నిర్మించవలసినదిగా కోరుచు ప్రతిపాదించటమైనది.
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**56**, తేది: **02-05-07** నందు తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది)

20/82- ఎగ్జిక్యూటివ్ క్లబ్ ఎదురు ఆటోనగర్ పోవు రోడ్డు (గురునానక్ రోడ్డు) చాలా ట్రాఫిక్‌గా నున్నందున ఆ రోడ్డును 100 అడుగుల రోడ్డుగా నిర్మించి సెంట్రల్ డివైడర్ మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వెంటనే నిర్మించవలసినదిగా కోరుచు ప్రతిపాదించటమైనది.
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**57**, తేది: **02-05-07** నందు తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది)

శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

21/83- ఒన్ టౌన్ ప్రాంతములలో మొక్కలు నాటే కార్యక్రమములు, గ్రీనరీలు ఏర్పాటు విషయములో ప్రత్యేక శ్రద్ధ తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

22/84- విజయవాడ నగరములో ఒన్‌టౌన్ ప్రాంతములలో వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకొంటూ, ముందుగా గాంధీజీ మున్సిపల్ హైస్కూలులో ఒక ట్రాక్ వీలయినంత త్వరగా ఏర్పాటు చేయగలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

23/85- 14వ డివిజన్‌లోని కళానగర్ ఇసుక పనివారల గృహములు ప్రాంతం మరియు గంగానమ్మ గుడి ప్రాంతం మరియు గాయిత్రి రోడ్డు, కృష్ణ వేణి రోడ్డు, శివ శంకర్ రోడ్డు, నీలవేణి రోడ్, వి.యం. రంగా రోడ్డు, సాయిరామ్ కట్ పీసెస్ రోడ్డు, యర్రపోతు వారి రోడ్డు, ఆళ్ళ చెల్లా రావు రోడ్డు, యస్.కె.కె.యం. పబ్లిక్ స్కూలు రోడ్డు, ఎన్.రఘు రోడ్డు, అయ్యప్ప రోడ్డు చివరలందు ఓ.డి.ఎ. వారి ఆర్థిక సహాయంతో రోడ్లు, డ్రైయిన్ల సౌకర్యము కల్పించినారు. మున్సిపల్ కార్పొరేషన్ వారు లైటింగ్ ఇతర సౌకర్యములు కలుగజేసినందున పై ప్రాంతము వారు ఎన్నో సంవత్సరముల నుండి పన్నులు చెల్లించుచున్నందున పై ప్రాంతముల వారికి ఇళ్ళ పట్టాలు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

24/86- మన నగరములో అసైన్డ్ భూములలో నివాసం వుంటున్న వారికి న్యాయం జరిగేటట్లు వారికి రిజిస్ట్రేషన్ క్రమబద్ధీకరించాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

25/87- జి.ఓ. నెం.86ను విజయవాడ నగరానికి వర్తింపజేయకుండా మినహాయింపు ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

26/88- ప్రకాశం బ్యారేజి నుండి పుష్కరం ఘాట్ వరకు అయిదవ నెంబర్ జాతీయ రహదారి గోతులతో నిండి వాహన చోదకులకు, పాదచారులకు యిబ్బందిగా వుంది. ఈ భాగం వరకు తక్షణ రిపేర్లు చేపట్టాల్సిందిగా సంబంధిత శాఖాధికార్లను కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

27/89- నగరపాలక సంస్థ పరిధిలో ఎ.పి. ట్రాన్స్‌కో వారి ఎలక్ట్రికల్ పోల్స్ 30 వేలు వున్నవి. 3 వేల ట్రాన్స్‌ఫార్మర్లు వున్నవి. ఇందు నిమిత్తం పన్ను విధించి వసూలు చేయవలసినదిగా ప్రతిపాదన.

28/90- వృద్ధాప్య పెన్షన్ గతంలో 2 నెలలు తీసుకొనకపోయిన వారికి కూడా 3వ నెల యిచ్చే వారు. ప్రస్తుతము ఏ నెలకు ఆ నెల మాత్రమే యిస్తాము, తరువాత నెలలో యివ్వము అంటున్నారు. అనారోగ్యం పేదరికంతో బాధపడే వృద్ధులు ఒక నెల రాలేని పరిస్థితి వచ్చినచో 2వ నెల యివ్వాలి, కాని యివ్వమంటున్నారు. గతంలో 3 నెలల వరకు గడువు యిచ్చారు. అదే పద్ధతి కొనసాగించాలని ప్రతిపాదన.

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

29/91- 19వ డివిజన్ కస్తూరిబాయి పేట ఆర్.సి.యం. చర్చి రోడ్డు మంచినీటి సరఫరా పైపు లైన్లు గత 30 సంవత్సరముల క్రితం ఏర్పాటు చేసినవి కావడం వలన గృహ వినియోగ కనెక్షన్లు విపరీతంగా పెరిగినవి. గతంలో వేసిన పైపు లైన్లు చిన్న సైజులో వున్నవి. మరియు తరచూ పైపు లైన్లు పగిలిపోయి కాలుష్యం ఏర్పడుచున్నవి. కావున తక్షణమే మంచినీటి సరఫరా పైపు లైన్లు పెద్ద సైజులో ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**30/92-** గుజ్జుల సరళాదేవి కళ్యాణ మండపంలో పై అంతస్తుకు (మొదటి అంతస్తుకు) ''భారత - జర్మనీ మైత్రి ప్రాంగణము'' గా నామకరణం చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**31/93-** నగరంలో చనిపోయిన వ్యక్తుల మరణ ధృవీకరణ పత్రముల విషయములో చిన్న వయసుల వారు చనిపోయిన సందర్భములో డెత్ సర్టిఫికెట్‌కు ఏ కారణంచేత చనిపోయినదీ డాక్టరు గారిచే ధృవీకరణ పత్రము అడుగుట జరుగుచున్నది. మరియు క్రిష్టియన్ మరియు ముస్లిమ్‌లు వారి మతాచారాల ప్రకారం చనిపోయిన వారిని మట్టి చేయుట జరుగుచున్నది. మట్టి చేయు ప్రదేశములలో మరియు కొన్ని హిందూ శ్మశాన వాటికలలో కూడా (స్వర్గపురి ఒక్క హిందూ శ్మశాన వాటిక మినహా) చనిపోయిన వ్యక్తి సమాచారము లిఖిత పూర్వకముగా ఇవ్వనందున డెత్ సర్టిఫికెట్ తీసుకొను విషయములో ప్రజలు ఇబ్బందులు పడుచున్నందున చనిపోయిన వ్యక్తి యొక్క మరణాన్ని ఆ ఏరియాలో వున్న శానిటరీ ఇన్‌స్పెక్టరు వివరములు సేకరించి, ఆ వివరముల ఆధారంగా ఎలాంటి నిబంధనలు లేకుండా డెత్ సర్టిఫికెట్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**32/94-** నగరంలో పారిశుద్ధ్య సిబ్బంది ప్రతి శానిటరీ డివిజన్‌లో **90%** హాజరు అయ్యే విధంగా తగు చర్యలు చేపట్టి నగర శానిటేషన్ (పారిశుద్ధ్యానికి) పెరుగుదలకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**33/95-** నగరపాలక సంస్థ పరిధిలో కార్పొరేషన్ వారిచే ఎలాట్ చేయబడిన (అర్బన్ పూర్‌కు) ఇళ్ళకు సంవత్సరానికి రూ.**2**/-లు మాత్రమే ఇంటి పన్ను వసూలు చేయాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**34/96-** నగరంలో నీటి మీటర్లు బిగించబడిన ఇళ్ళ నుండి మీటరు ఛార్జీలతోపాటు వాటర్ ట్యాక్స్ కూడా వసూలు చేయుచున్నారు. వాటర్ ట్యాక్స్ రూ.**80**/-లు వసూలు చేయరాదని మరియు మీటరుపై ఛార్జీలు వసూలు చేయుటకు టారీఫ్‌ను నిర్ణయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు, 6వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**35/97-** **1969**వ సంవత్సరములో మన విజయవాడకు కౌన్సిలర్‌గా వుండి స్వర్గస్థులయిన శ్రీ బెల్లపు శ్రీరాములు గారి సేవలకు ప్రతిగా మూడు రోడ్లు కలసిన నిమ్మతోట సెంటర్ నందు ''బ్రెస్ట్ సైజ్'' విగ్రహాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**36/98-** నగరంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోవడం జరిగినది. వాహనాల సంఖ్య కూడా పెరిగినది. వాహనాల పార్కింగ్ కొరకు రోడ్లను వినియోగిస్తున్నారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుచున్నది. కావున నగరంలోని ప్రధాన వీధులలో క్రొత్తగా నిర్మించతలపెట్టిన ఇండ్లకు సెల్లార్ పర్మిషన్ (పార్కింగ్ కొరకు) ఇచ్చినట్లయినచో పార్కింగ్ సమస్య కొంత వరకు తీరే అవకాశం వున్నది. కావున ఈ క్రింద తెలియపరచిన వీధులలో సెల్లార్ (పార్కింగ్ కొరకు) పర్మిషన్ ఇవ్వవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది :
**1.** యం.జి.రోడ్డు, **2.** కారల్ మార్క్స్ రోడ్డు, **3.** టి.పి. రోడ్డు, **4.** గణపతి రావు రోడ్డు, **5.** కెనాల్ రోడ్డు, **6.** బ్రాహ్మిన్ స్ట్రీట్, **7.** క్రామ్‌బే రోడ్డు, **8.** సత్యన్నారాయణపురం రైల్వే రోడ్డు, **9.** భగత్‌సింగ్ రోడ్డు, **10.** పంట కాలువ రోడ్డు, **11.** హైస్కూల్ రోడ్డు, **12.** హైవే రోడ్డు (చెన్నై - విశాఖ), **13.** టిక్కిల్ రోడ్డు.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**37/99-** మన కార్పొరేషన్ పరిధిలో లే-అవుట్ స్థలాలకి కాంపౌండ్ వాల్స్ లేకపోవుట వలన వాటి గురించి మన ఆఫీసులో సరైన రికార్డ్సు లేకపోవుట వలన ఆ స్థలాలని వేరే వారు ఆక్రమిస్తున్నారు. తరువాత వేరే వారు చెబితే గాని మన అధికారులు వెళ్ళటం లేదు. వారు వెళ్ళేటప్పటికే వాళ్ళు కోర్టుకి వెళ్ళటం, ఆ తరువాత మన అధికారులు పట్టించుకోక పోవడం జరుగుచున్నది. కనుక ఇప్పటికైనా వెంటనే లే-అవుట్ లేని స్థలాలకి వెంటనే కాంపౌండ్ వాల్స్ కట్టించి కార్పొరేషన్‌కి చెందిన స్థలాలని కాపాడునట్లుగా తీర్మానించవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, **23**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**38/100-** విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలోని శానిటరీ డివిజన్ల సంఖ్యను నగరపాలక సంస్థ ఎలక్ట్రోరల్ డివిజన్ల (కార్పొరేటర్ల డివిజన్ల) సంఖ్యకు అనుగుణంగా **59** శానిటరీ డివిజన్లుగా మార్పు చేయాల్సిందిగా, అందు నిమిత్తం తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ గోగుల రమణారావు, **54**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**39/101-** నగరపాలక సంస్థలో ఉత్తర ప్రత్యుత్తరాలన్నియూ తెలుగులో వ్రాయాలని, విజయవాడ నగరంలో అన్ని చోట్లా బోర్డుల మీద మరియు వ్యాపార సంస్థల పేర్లు మొదటిగా తెలుగు మాత్రమే వుండాలని (తదుపరి ఏ భాషనైనా వ్రాసుకొనవచ్చు) అమలు చేయునట్లుగా కమీషనర్ గారు చర్యలు తీసుకొనవలయును. అలాగే నగరంలో ముఖ్యమైన కూడళ్ళలో రహదార్ల మార్గాలు తెలియచేస్తూ బోర్డులను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, **36**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**40/102- 36**వ డివిజన్‌లో ఎక్కువగా ఎస్.సి., ఎస్.టి., బి.సి., ముస్లిం మైనార్టీ నిరుపేద ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారు. డివిజన్‌లో ప్రజలు వివాహాది శుభకార్యక్రమాలు, ఫంక్షన్లు నిర్వహన కొరకు మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ గద్దె రామ్మోహన్ గారు అభివృద్ధి నిధులతో సి.ఎస్.ఐ., చర్చి ఆవరణలో ఒకటి, రామాలయం గుడి దగ్గరలో ఒక కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేసినారు. కాని వాటిలో విద్యుత్తు, వాటర్ సౌకర్యం కల్పించ బడకపోవడం వలన ఆ రెండు కమ్యూనిటీ హాల్స్ ప్రజల అవసరాలకు నిరుపయోగంగా వున్నవి. కావున వెంటనే ఆ రెండు కమ్యూనిటీ హాల్స్‌నకు కూడా వంట గది నిర్మాణం, కరెంటు, మంచినీటి సప్లయి సౌకర్యాలు కల్పించి ప్రజా వినియోగంలోనికి వచ్చు విధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**41/103- 36**వ డివిజన్ వించిపేట, తేత్రాస్వామి పిళ్ళే వీధి, రామాలయం వీధి, వినాయకుని గుడి వీధి, కొండ ప్రాంత రోడ్లు, మెట్ల మార్గం వలన పై భాగం వరకు వాహనాలు వెళ్ళే అవకాశం లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. అనారోగ్యమునకు గురిఅయ్యే ప్రజలు హాస్పిటల్‌కి వెళ్ళాలన్నా, పై ప్రాంతమునకు ఏదైనా వస్తువులు చేర్చవలెనన్న తీవ్ర సమస్యలు ఏర్పడుచున్నవి. కావున మెట్లు తొలగించి అప్రోచ్ రోడ్డుగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**42/104- 36**వ డివిజన్ నైజాంగేటు సెంటర్‌లో బార్బర్ షాపు వద్ద **4** రోడ్ల కూడలి జంక్షన్, ట్రాఫిక్ ఎక్కువగా వున్న రోడ్డు ప్రక్క పెద్ద సైడ్ డ్రైయిన్, ఓపెన్‌గా ఉండుట వలన వర్షా కాలం వర్షం నీరు డ్రైయిన్‌పై పొంగి ప్రవహించడం, రోడ్లు, సైడ్ డ్రైయిన్ ఒకే లెవల్‌గా ఉండి ప్రజలు, పిల్లలు అనేకసార్లు ప్రమాదములకు గురిఅవుచున్నారు. కావున వెంటనే సైడ్ డ్రైయిన్‌పై ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**43/105- 36**వ డివిజన్‌లో ఎక్కువగా ఎస్.సి., ఎస్.టి., బి.సి., ముస్లిం మైనార్టీ నిరుపేద ప్రజలు ఎక్కువగా వున్నారు. నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికుల నివాస ప్రాంతంగా ఉన్నది. మిగిలిన ప్రజలు వివిధ చేతి వృత్తులపై అధారపడి జీవించే ప్రజలు ఎక్కువగా వున్నారు. తీర్మానము నెం.**19**, తేది: **29-05-06**న నగరపాలక సంస్థ ద్వారా నిర్వహిస్తున్న శ్రీ మోటూరు హనుమంత రావు ప్రాధమిక పాఠశాలను అప్-గ్రేడ్ చేయుటకు కౌన్సిల్ తీర్మానము చేయబడినది. కాని అప్-గ్రేడ్ చేయకపోవడం వలన స్థానిక నిరుపేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. కావున వెంటనే స్కూలు అప్-గ్రేడ్‌చేసి, ఇంగ్లీష్ మీడియం క్లాసులు నిర్వహణ కూడా చేపట్టి స్థానిక నిరుపేద, మద్య తరగతి ప్రజలకు తగిన న్యాయంచేస్తూ, విద్యా భోధన అవకాశం కల్పించవలసినదిగా ప్రతిపాదించటమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

44/106- వృద్ధాప్య పించన్లు, వితంతు పించన్లు, వికలాంగ పించన్లు దరఖాస్తూల పరిశీలన పూర్తిచేసి సత్వరం మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుచున్నాను.

45/107- నగరంలోని వివిధ డివిజన్లలో జరగాల్సిన 'పనులకు' సంబంధించి టెండర్స్ దాఖలు చేయకపోవడంతో చాలా యిబ్బంది కలుగుతోంది. రానున్న వర్షాకాలం తీవ్ర ఇబ్బందులకు గురి కావలసివస్తుంది. మెటీరియల్ రేట్లు పెరగడంతో ఎవరూ టెండర్లు వేసేందుకు ముందుకు రాని స్థితి నెలకొనివుంది. కాబట్టి జూన్ నెల నుండి రావలసిన ఎస్.ఎస్.ఆర్. రేట్లు వర్తింపజేసి 'పనులు' పూర్తయ్యేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

46/108- విజయవాడ నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగంలో కార్మికులకు అవసరమైన పనిముట్లు అందుబాటులో లేకపోవడం వలన నగరంలో శానిటేషన్ మెరుగుపరచుటకు ఆటంకములు ఏర్పడుచున్నవి. కావున కార్మికులకు అవసరమైన లాగుడు బండ్లు, చీపుర్లు, గంపలు, పారలు, రేకులు వెంటనే సప్లయి చేయవలసినదిగాను, అదే విధముగా మిగిలిన విభాగాలకు కూడా అవసరమైన వస్తువులు సప్లయి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

47/109-నగరంలో వివిధ డివిజన్ల సరిహద్దులు నగరపాలక సంస్థ ఎన్నికల (2005)కు ముందు మార్చడమైనది. వివిధ డివిజన్లలో వీధి పేర్లు తెల్పుతూ యారో నేమ్ బోర్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడుచున్నారు. కావున అన్ని డివిజన్లలో యారో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

48/110- 19వ డివిజన్ ఇజ్జాడ వారి వీధి, మున్సిపల్ కాలనీలో భూగర్భ డ్రైనేజి మరియు వాటర్ పైపు లైను నూతనంగా ఏర్పాటు చేయడమైనది. కావున రోడ్లు పూర్తిగా పాడైనవి. కావున వెంటనే సిమెంటు రోడ్లు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి, 51వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

49/111- షుమారు 20 సంవత్సరములకు పూర్వము నిర్మించిన చిట్టినగర్ నుండి గుణదల వరకు ఏర్పాటు చేయవలెనను తలంపుతో కొంత వరకు ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు చాలా వరకు గోతులమయముగా మారిపోయినది. కావున ఈ రోడ్డును యుద్ధ ప్రాతిపదికన వెంటనే కనీసము రబ్బీషు రోడ్డుగా ఏర్పాటు చేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి మురపాల సత్యవతి, 58వ వార్డు మెబరు గారి ప్రతిపాదనలు:-

50/112- 58వ డివిజన్ రాధానగర్, డోర్ నెం.77-64-1 వద్ద కల్వర్టులేక ప్రజలు అనేక ప్రమాదాలకు గురి అవుచున్నారు. కావున వెంటనే కల్వర్టు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

51/113- 58వ డివిజన్ కొత్త రాజీవ్‌నగర్ ప్లాట్ నెం.2143 వద్ద ఉన్న కరెంట్ స్తంభం నెంబరు 150/118నకు కరెంట్ 3వ వైరు, అలాగే విశాలాంధ్ర కాలనీలో ప్లాట్ నెం.138 వద్ద ఉన్న కరెంట్ స్తంభానికి కూడా 3వ వైరు వేయుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.
నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

దీ.19-06-2007 మంగళవారము ఉదయము గం.10.30 ని॥లకు జరుగు

సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

...

52/114- శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి, 45వ వార్డు మెంబరు గారు విజయవాడ నగరపాలక సంస్థ వారి జిమ్స్ నందు జిమ్ పరికరములు తక్కువగా ఉన్నందున చాలా మంది ప్రైయివేటు జిమ్‌లకు వెళ్ళుచున్నారని, సంబంధింత పరికరములు ఎక్కువగా ఉన్నట్లయితే కార్పోరేషన్ జిమ్‌లకు అధికముగా వినియోగించుట వలన ఆదాయం కూడా ఎక్కువగా వచ్చునని తెల్పుచూ మరియు కార్పోరేషన్ నందు పనిచేయుచున్న వివిధ కోచ్‌ల యొక్క వేతనములు స్వీపరులు కన్నా చాలా తక్కువగా ఉన్నందున సదరు వేతనములను పెంచవలసినదిగా ప్రతిపాదించగా, కౌన్సిల్ వారి తీర్మానము నెం.258, తేది.30-08-2006 నందు ఆఫీసు వారి రిమార్కులను కోరుతూ తీర్మానించియన్నారు.

పై తీర్మానముననుసరించి ఆఫీసు వారి రిమార్కులను కమీషనరు గారికి సమర్పించగా, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు (NIS) ఆధ్వర్యములో శిక్షణ పొంది, సర్టిఫికెట్ పొందిన కోచ్‌లకు వేతనము నెలకు రూ.4,000/-లు, మరియు ఇతర కోచ్‌లకు రూ.3,000/-లు చెల్లించుచున్నట్లు తెలియచేసియున్నారు. సదరు విషయముపై నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు (NIS) వారి వేతానాల ప్రకారం మన కోచ్‌లకు కూడా చెల్లించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు పంపడమైనది.

అందుపై కౌన్సిల్ వారు వారి తీర్మానము నందు నగరపాలక సంస్థకు చెందిన జిమ్‌లలో పరికరాలు రిపేర్లు చేయవలసినదిగాను అదనముగా అవసరమైన చోట నూతన పరికరాలను ఏర్పాటుచేసి, అందులో పనిచేయుచున్న కోచ్‌లకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు (NIS) వారు వేతనాలు చెల్లించవలసినదిగా తీర్మానించడమైనది.

నగరపాలక సంస్థ వారి ఆధీనములో గల జిమ్‌లు స్విమ్మింగ్ పూల్స్ మరియు స్టేడియం నందు పనిచేయు కోచ్‌లకు నగరపాలక సంస్థ వారే ప్రతి నెల గౌరవ వేతనములు చెల్లించుచున్నాము. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు వారు కోచ్‌లకు వేతనము చెల్లించుటకు వీలుపడదు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు అనునది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చు కేంద్రము మాత్రమే. కావున నగరపాలక సంస్థకు సంబంధించిన జిమ్స్, స్విమ్మింగ్ పూల్స్ మరియు స్టేడిషయంల యందు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సులో సర్టిఫికెట్ కోర్సులో ట్రైనింగ్ పొందిన కోచ్‌లకు మరియు ఇతర కోచ్‌లకు కూడా నగరపాలక సంస్థవారే గౌరవ వేతనములు చెల్లించవలసియున్నందున మరియొకసారి కౌన్సిల్ వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.డి.యస్-65048/2006)

53/115- శ్రీ ఆకుల కిరణ్, 50వ డివిజన్ కార్పోరేటర్ తన ప్రతిపాదనలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్, విజయవాడ వారు వారికి స్థలము కేటాయించిన యెడల ఒక హాలు తమ స్వంత నిధులతో నిర్మాణము చేసి ప్రతివారం ఒక రోజు ఉచిత వైద్య సహాయము చేయగలమని తెలిపినందున స్థలము కేటాయించవలసినదిగా ప్రతిపాదించగా కార్పోరేషన్ వారు తమ తీర్మానము నెం.35, తేది.29-05-2006లో ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియజేయునది ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్, విజయవాడ వారికి హాలు నిర్మాణము నిమిత్తము కేటాయించుటకు ఖాళీ స్థలాలు విజయవాడ నగరపాలక సంస్థ వద్ద లేవని కార్పోరేషన్ వారికి తెలుపుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-32298/2007)

54/116- శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి తమ ప్రతిపాదనలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని జర్నలిస్టులకు, పత్రికా ఫోటో గ్రాఫర్లకు కార్పొరేషన్‌కు సంబంధించిన ఖాళీ స్థలములో ఇళ్ళు నిర్మించుకొనుటకు స్థలాలు కేటాయించవలసినదిగా ప్రతిపాదించగా కార్పోరేషన్ వారు తమ తీర్మానము నెం.101, తేది.07-07-2006లో ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియజేయునది, జర్నలిస్టులకు, పత్రికా ఫోటోగ్రాఫర్లకు ఇండ్ల స్థలాలు కేటాయించుటకు నగరపాలక సంస్థ వద్ద ఖాళీ స్థలాలు లేవని కార్పోరేషన్ వారికి తెలుపుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-32300/2007)

55/117- గౌ. శ్రీ సి.హెచ్.బాబూరావు, 55వ డివిజన్ కార్పోరేటరు గారు శాంతినగర్ మరియు అజిత్‌సింగ్ నగర్ ఏరియాలో రీడింగ్ రూమ్ ఏర్పాటునకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించగా కౌన్సిల్ వారు ఆఫీసు వారి రిమార్కుల కొరకు తీర్మానించియున్నారు.

అందుపై పి.ఆర్.ఓ. ఇన్‌ఛార్జి వారిని రిమార్కులు కోరగా వారు కృష్ణా హోటల్ సెంటర్ అజిత్ సింగ్‌నగర్ ఏరియాలో ఒక రీడింగ్ రూమ్ వున్నదనియూ కావున ఆ ప్రాంతములో రీడింగ్ రూమ్ అవసరము లేదనియూ సూచించినారు.

మరియు శాంతినగర్ ఏరియాలోని శారదా సమితి స్కూల్ ప్రాంగణంలో రీడింగ్ రూమ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశము కలదనియూ మరియు ఆ స్కూలునకు కార్పోరేషన్ వారే ఆ ప్రదేశమును లీజునకు ఇచ్చియున్నారనియూ, మరియు గౌ. శ్రీ సిహెచ్.బాబూరావు, కార్పోరేటర్ వారు ఈ విషయాన్ని గౌ. కంకిపాడు యం.యల్.ఏ., వారికి చెప్పగా గౌ. యం.యల్.ఏ వారు రీడింగ్ రూమ్ నిర్మాణమునకు కొంత ఫండ్‌ను మంజూరు చేస్తామని చెప్పియున్నారనియూ వారి రిమార్కులలో తెలిపినారు.

అందుపై, శారదా సమితి స్కూల్ లీజు అగ్రిమెంటు వివరములను అక్కడ రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయుటకు సాధ్యపడునా లేదా ఆ వివరములను అన్నింటిని తెలుపవలసినదిగా ఎ.సి.2 వారిని రిమార్కులు కోరగా ఆర్.ఐ.-13 వారు వారి రిమార్కులలో శారదా సమితి స్కూల్ ఆవరణలో రీడింగ్ రూమ్ నిర్మించి ఏర్పాటు చేయుటకు అవకాశము వున్నదనియూ, శారదా సమితి స్కూల్‌కు లీజుకి ఇచ్చి 25 సంవత్సరాలు కాల పరిమితి ముగియనున్నదనియూ వారు తరువాత కాలమునకు అద్దెలేని పద్ధతిలో లీజునకు ఇవ్వవలసినదిగా కోరియున్నారనియూ వారి రిమార్కులలో తెలిపినారు. మరియు శాంతినగర్‌లోని డోరు నెం.77-3-22కు ఎదురుగా వున్న మసీదు దగ్గర గల మున్సిపల్ కార్పోరేషన్ పార్కు ఆవరణలో రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయుటకు అవకాశమున్నదనియూ అది ప్రజలకు చాల ఉపయోగకరముగా ఉండునని ఆర్.ఐ-13 వారు వారి రిమార్కులలో తెలిపియున్నారు.

కావున, గౌ. శ్రీ సిహెచ్.బాబూరావు గారి ప్రతిపాదన మేరకు కృష్ణా హోటల్ సెంటర్ అజిత్‌సింగ్ నగర్‌లో రీడింగ్ రూమ్ వున్నందున మరొక రీడింగ్ రూమ్ అవసరం లేదనియూ మరియు శాంతినగర్ ఏరియాలో డోరు నెం.77-3-22నకు ఎదురుగా వున్న మసీదు దగ్గరలో గల మునిసిపల్ కార్పోరేషన్ పార్కు ఆవరణలో రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయుట ఉపయోగకరముగా వుండునని ఆర్.ఐ.-13 వారు వారి రిమార్కులలో తెలియజేసి ఉన్నారు.

కావున, సదరు విషయమును కౌన్సిల్ వారికి తెలియజేయుచూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.సి3-28309/2005)

56/118- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యొక్క మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ వారు ఆంధ్రప్రదేశ్‌లో గల పట్టణాలలో పేదరిక నిర్మూలనకు మునిసిపల్ ఏరియాలో పేదరిక నిర్మూలన మిషన్‌లు ఏర్పాటు చేయుచూ ది.06-04-2007న జారీ చేసిన జి.ఓ.యం.యస్.నెం. 414 యం.ఎ. ను చదవటమైనది.

గత 50 సంవత్సరముల కాలము నుండి ఆంధ్రప్రదేశ్ పట్టణములలో పేదరికం గణనీయముగా పెరుగుచున్నందున రూరల్ ఏరియాలలో నిర్వహించుచున్న పేదరిక నిర్మూలనా మిషన్ వలె, పట్టణ ప్రాంతాలలో కూడా అట్టి పథకము అమలు పర్చుటకు ప్రభుత్వము వారి ముఖ్య ఉద్దేశముగా తెలియపరచుచున్నది.

పై పథకమునకు (ఎ) గౌరవ ముఖ్యమంత్రి చైర్‌పర్సన్ గాను, గౌరవ పుర పరిపాలనా శాఖ మంత్రి వైస్-చైర్‌పర్సన్ గాను, ప్రభుత్వ కార్యదర్శి మరియు కమీషనరు యు.పి.ఎ., వారు కన్వీనర్ గాను మరియు వివిధ శాఖల సెక్రటరీలు మరియు బ్యాంకు అధికారులు మొదలగు వారితో గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేసియున్నారు మరియు (బి) ప్రభుత్వ కార్యదర్శి మరియు కమీషనరు యు.పి.ఎ., మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ వారు చైర్‌పర్సన్‌గాను, మిషన్ డైరెక్టరు పేదరిక నిర్మూలన కమీషనర్ వారు మరియు డైరెక్టరు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు సొసైటీ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్‌టీ వారిచే నామినేట్ చేయబడిన ఒక వ్యక్తి గాని, హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ ఆఫీసరు గారు, విశాఖ మునిసిపల్ కార్పోరేషన్ కమీషనరుగారు, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కమీషనరు గారు మెంబర్లుగా వ్యవహరిస్తూ ఎగ్జిక్యూటివ్ కమిటీ నియమించబడినది. మరియు పై తెలియజేసిన కార్యక్రమము అమలుపర్చుటకుగాను అగు వ్యయమును SJSRY మరియు APUSP ఫండ్సు నుండి వినియోగించుకొనవచ్చును అని తెలియజేసినారు.

కావున పట్టణ పేదరిక నిర్మూలన కొరకు స్థాపించదలచిన మిషన్‌పై ఇచ్చిన ప్రభుత్వము వారి ఉత్తర్వులను కౌన్సిల్ వారి దృష్టికి తీసుకురావటమైనది. సదరు జి.ఓ.ను రికార్డు చేయవలసినదిగా కోరటమైనది. (ఆర్.సి.యు2-38525/2006).

57/119- ఇందిరమ్మ పథకము ఫేజ్-II నందు పింఛన్ల మంజూరు నిమిత్తం ఎంపిక చేసిన లబ్దిదారులను ప్రత్యేక టీములను నియమించి తిరిగి మరల పరిశీలన చేయించవలసినదిగా ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్.నెం.337, తేది.23-05-2007 నందు ఆదేశించియున్నారు.

ప్రభుత్వము వారి ఉత్తర్వుల ననుసరించి విజయవాడ నగర పరిధిలో గల 59 డివిజన్లకు గాను 31 ప్రత్యేక టీములను నియమించి రీ-వెరిఫికేషన్ చేయించుట జరిగినది.

కావున, సభ్యుల పరిశీలన నిమిత్తం జి.ఓ.యం.యస్.నెం.337, తేది.23-05-2007ను రికార్డు చేయు నిమిత్తం కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (ఆర్.సి.యు4-25874/2007)

58/120- ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.(పి) నెం.133, ది.12-06-2007లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు కరువు భత్యమును ది.01-01-2007 నుండి 18.840% నుండి 24.492% వరకు పెంచుతూ ది.01-01-2007 నుండి ది.31-05-2007 వరకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో జమ చేయుటకు మరియు ది.01-06-2007 నుండి జీతముతోపాటు చెల్లించుటకు సంబంధించిన జి.ఓ.ను రికార్డు చేయు నిమిత్తముగా కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.సి1-11643/2005).

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన **1955** హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-**88(జె)** ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

...

శ్రీ బుద్ధా జగన్నాధం, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

59/121- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే "యువజనోత్సవములు" (YOUTH FESTIVAL) ఈ సంవత్సరము డిసెంబరు నెలలోకాని, జనవరి, 2008లో కాని తప్పక నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

60/122- 19వ డివిజన్ బెల్లపు శోభనాద్రి వీధి మెయిన్ రోడ్డు నందు భూగర్భ డ్రైనేజీ పైపు లైను కేవలం ' 6 ' అంగుళాల పైపు లైను గత 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినారు. ప్రస్తుతం జనాభా విస్తీర్ణం పెరిగి కనెక్షన్లు విపరీతముగా పెరిగి పైపు లైను తరచూ లీకేజీలు ఏర్పడటం, వ్రొంగి రోడ్లపై ప్రవహిస్తున్నది. కావున బెల్లపు శోభనాద్రి గ్రంథాలయం నుండి వేముల శ్యామలా దేవి వీధి రోడ్డు ట్రాఫిక్ సిగ్నెల్స్ వరకు భూగర్భ డ్రైనేజీ మెయిన్ పైపు లైన్‌ను అడుగు వైశాల్యం పైపు లైన్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

61/123- విజయవాడ నగరములో గృహస్తులకు మీటర్ ద్వారా నగరపాలక సంస్థ సరఫరా చేయుచున్న మంచినీటి ఛార్జీలను తగ్గించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

62/124- గ్రామ సభలో కార్పోరేటర్, గ్రామ పెద్దల కమిటీ ఎంపిక చేసిన వారందరికీ పెన్షన్‌లు మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి, 41వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

63/125- విజయవాడ నగరంలో ప్రధానమైన మురికివాడలు మరియు బడుగు, పేద వర్గాలకు కనీస అవసరాలైన వైద్య సదుపాయము అందుబాటులో వుండే విధంగా సంచార వైద్యశాలను (Mobile Hospitals) ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ నూకల నాగేశ్వరరావు, 39వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

64/126- 39వ డివిజన్ పరిధిలో నీటి మీటర్లు బిగించిన వాటికి రెసిడెన్షియల్, కమర్షియల్ ఏరియా అగుట వలన మీటరు చార్జీలను కమర్షియల్ చార్జిలుగా వసూలు చేయుట వలన చాలా మంది ఇబ్బంది పడుచున్నారు. కావున వాటిని గుర్తించి వెంటనే రెసిడెన్షియల్ ఛార్జిలుగా వసూలు చేయవలసినదిగా మరియు మార్పు చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

65/127- 1998-99వ సంవత్సరము నందు గత కౌన్సిల్ తీర్మానం ప్రకారం కెనాల్ రోడ్డు నుండి కాళేశ్వరరావు మార్కెట్‌కు "Sub-Way" ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానం చేసి సగం పూర్తి చేసి మిగిలిన పని ఆపివేసినారు. కనుక JNNURM నిధులతో మిగిలిన "Sub-Way"ని పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

66/128- లో-బ్రిడ్జి నుండి వినాయకుని గుడి వరకు చీకటిగా ఉండుట వలన అచ్చట యాక్సిడెంట్లు జరుగుచున్నవి. అచ్చట బస్ స్టాప్ ఉండుట వలన, ఆటోలు నడుపుట వలన ప్రజలకు ఇబ్బందికరముగా ఉండుటవలన దొంగతనాలు జరుగుచున్నవి. కనుక అచ్చట యం.వి.ల్యాంప్ (మెర్క్యురి లైట్లు) ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి. గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మరియు శ్రీ జి. కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబరు గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:-

67/129- నగరంలోని సిటీ బస్సు రూట్లలో ప్రయాణీకుల సౌకర్యార్థం దాదాపు 150కి పైగా బస్సు షెల్టర్సు వుండేవి. ఇందులో చాలా భాగం దాతల విరాళాలతోను, నగరపాలక సంస్థ, ఆర్.టి.సి.నిధులతోను నిర్మించబడినవి. ప్రయాణీకుల విశ్రాంతి కొరకు ప్రయోజనకరంగా వుండేవి.

అయితే, గత 2, 3 సంవత్సరాలుగా నగరంలో చేపట్టబడిన రోడ్ల విస్తరణ కారణంగా చాలా షెల్టర్సు నిర్మూలించబడినవి. ఫలితంగా వేలాది ప్రయాణీకులు ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు మండుటెండల్లో బస్ స్టాపుల వద్ద యమ యాతనలు అనుభవించటం చూస్తున్నాం. ఇది మిక్కిలి దురదృష్టకరం. ఈ అసౌకర్యాన్ని తక్షణం తొలగించటం నగరపాలక సంస్థ కర్తవ్యం.

కార్పోరేషన్ ట్రాఫిక్ కమిటి, టౌన్ ప్లానింగ్, పోలీస్, ఆర్.టి.సి. ప్రతినిధులతో కూడిన బృందం అన్ని బస్సు రూట్ రోడ్లను, అక్కడ షెల్టర్సు ఏర్పాటు చేయవలసిన ప్రాంతాలను నిర్ధారణ చేయాలని, అందుకు రానున్న 2 నెలల్లోగా ప్రాంతాలను గుర్తించి, అక్కడ షెల్టర్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, తద్వారా, ప్రయాణీకుల బాధలు తొలగించాలని, ఈ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం సెప్టెంబరు ఆఖరుకు పూర్తి చేయాలని ప్రతిపాదించుచున్నాము.

శ్రీ పి. గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

68/130- మేయర్ నాయకత్వాన తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలలో పర్యటించి ఆయా కార్పొరేషన్‌ల చట్టాలు, మేయర్-ఇన్-కౌన్సిల్ విధానం, రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ గ్రాంట్ల విషయంలో మన కార్పోరేషన్‌కు వాటికి తేడాలు వున్నట్లయినచో వాటిలో మంచివి అనగా ఈ నగర అవసరాలకు తగ్గట్లుగా వున్న వాటిని మాకు వివరించి అమలు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

69/131- 14వ డివిజన్‌లో 6 నెలలు మరియు సంవత్సరము దాటిన డ్వాక్రా గ్రూపులు చాలా వున్నవి. ఆయా గ్రూపుల వారు వివిధ బ్యాంకులలో అకౌంటులు కలిగి వుండి పొదుపులు చేయుట వినియోగించుట జరుగుచున్నది. ఆయా గ్రూపుల వారికి ఆర్థిక సహాయం కొరకు బ్యాంకులకు కాళ్ళు అరిగేల తిరుగుచున్నప్పటికీ లోన్లు మంజూరు చేయనందున వారి యొక్క ఆర్థిక అవసరాలకు పూర్వంలాగా స్పందన మరియు షేర్ లాంటి మైక్రో ఫైనాన్స్ సంస్థలను రుణముల కొరకు ఆశ్రయించడం జరుగుచున్నందున వారి బాకీలు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకొన్న సందర్భాలు ఎన్నో. అందు వలన 6 నెలలు నిండిన ప్రతి డ్వాక్రా గ్రూపులకు లోన్లు మంజూరు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి, 41వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

70/132- విజయవాడ నగరపాలక సంస్థ నందు గల మరుగుదొడ్లను శుభ్రపరచుచున్న స్థానిక పొదుపు సంఘముల సభ్యులకు మాత్రమే మరుగుదొడ్ల నిర్వహణ బాధ్యతలను అప్పగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ

ది.19-06-2007 మంగళవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

<u>సభ్యుల హాజరు</u>

1. శ్రీమతి మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీమతి అన్నే ప్రసన్న,
డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
7. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
8. శ్రీమతి తాడి శకుంతల
9. శ్రీమతి నల్లూరు ఉషారాణి
10. శ్రీమతి కోనేరు రమాదేవి
11. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
12. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
13. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
14. శ్రీమతి కోగంటి విమలకుమారి
15. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
16. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
17. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
18. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
19. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
20. శ్రీమతి కాజా సరోజ
21. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
22. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
23. శ్రీ అడపా శేషగిరి
24. శ్రీ కాశీనాథ్ దోనేపూడి
25. శ్రీ కోరాడ రామ్మోహన రావు
26. శ్రీ బుద్దా జగన్నాథం
27. శ్రీ ఖాదర్
28. శ్రీ పత్తి నాగేశ్వర రావు
29. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
30. శ్రీ తాజ్‌నోత్ దాసు
31. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
32. శ్రీమతి కోళ్ళ సుధారాణి
33. శ్రీ షేక్ కరిముల్లా
34. శ్రీమతి సుఖమంచి శైలజ
35. శ్రీమతి చిలకా సలోమి
36. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
37. శ్రీ బోయి సత్యబాబు
38. శ్రీ మహదేవు అప్పాజీరావు
39. శ్రీ నూకల నాగేశ్వర రావు
40. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
41. శ్రీ కునుకు రాజశేఖర్
42. శ్రీమతి వీరమాచినేని లలిత
43. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
44. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
45. శ్రీ సామంతపూడి నరసరాజు
46. శ్రీ మీసాల రాజేశ్వర రావు
47. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
48. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
49. శ్రీ ఎరుబోతు రమణారావు
50. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
51. శ్రీ గోగుల రమణారావు
52. శ్రీ చిగురుపాటి బాబూరావు
53. శ్రీ బి.హెచ్.యస్.వి.జానారెడ్డి
54. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
55. శ్రీమతి మురిపాల సత్యవతి
56. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు:-</u>

57. శ్రీ షేక్ నాసర్ వలి, ఎం.ఎల్.ఏ.,
పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు.

<u>కో-ఆప్టెడ్ సభ్యులు:-</u>

58. శ్రీ సంపర రామమోహన రావు
59. శ్రీ కోరాడ విజయ కుమార్
60. శ్రీమతి చలపాటి లలితాదేవి
61. శ్రీమతి కడియం చారమ్మ
62. శ్రీ మునీర్ అహ్మద్

సభకు మేయరు శ్రీమతి మల్లిక బేగం గారు అధ్యక్షత వహించిరి.

* * *

<u>సంతాప తీర్మానము</u> :- కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, స్వతంత్ర పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి మాజీ సభ్యునిగా, కె.డి.సి.సి.బ్యాంక్ డైరెక్టర్‌గా పని చేసిన శ్రీ సుంకర సత్యనారాయణ గారు ది.05-06-2007న స్వర్గస్థులైనారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది.

* * *

1/63 ధృవపరచడమైనది

2/64 ప్రశ్నలు - జవాబులు

3/65 విజయవాడ నగరము నందు బి.ఆర్.టి.యస్. కారిడార్‌కు డిపోగానూ మరియు టెర్మినల్ స్టేషన్‌గాను ఏర్పాటు నిమిత్తం నగరపాలక సంస్థ అధికారులు చూపిన స్థలంలో గతంలో వున్న లారీ స్టాండునే కొనసాగించవలసినదిగా తీర్మానించడమైనది.

4/66 ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ కమిటీకి రిఫర్ చేయడమైనది.

5/67 ఈ అంశము నందు లోగడ చేసిన తీర్మానమునకు అనుగుణముగా కమీషనర్ గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

6/68 ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

7/69 స్థాయీ సంఘము వారి తీర్మానమును అమలు పరచవలసినదిగా తీర్మానించడమైనది

**8/70 –** హెచ్చు పాటదారుడు శ్రీ యస్.మహ్మద్ ఆలీ గారికి షాపును కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది.

9/71 స్థాయీ సంఘం వారి తీర్మానమును అమలు పరచవలసినదిగా తీర్మానించడమైనది

10/72 నగర పరిధిలో లే-అవుట్ లేని ప్రాంతాలకు నిబంధనలకు లోబడి ప్లానులు మంజూరు చేయుటకునూ గతంలో అమలు జరిపిన చ.మీ. రు.100/-లు వసూలు పద్ధతినే కొనసాగించవలసినదిగా తీర్మానించడమైనది.

11/73 ప్రతిపాదన ఆమోదించడమైనది

12/74 ఎడ్యుకేషన్ కమిటీకి రిఫర్ చేయడమైనది

**13/75 –** అధికారుల సూచన మేరకు ప్రతిపాదనను ఉపసంహరించుకొనడమైనది.

**14/76 –** అధికారుల సూచన మేరకు ప్రతిపాదనను ఉపసంహరించుకొనడమైనది.

15/77 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

16/78 ప్రతిపాదన తిరస్కరించడమైనది

17/79 ప్రతిపాదన ఆమోదించడమైనది

**18/80 –** నిబంధనలకు అనుగుణముగా సదరు స్థలమును కార్పొరేషన్ వారు తీసుకొని రోడ్డును వెడల్పు చేయవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

19/81 JNNURM నిధులతో సదరు రిజర్వాయర్ పనులు చేపట్టుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

20/82 ప్రతిపాదన ఆమోదించడమైనది
21/83 ప్రతిపాదన ఆమోదించడమైనది
22/84 ప్రతిపాదన ఆమోదించడమైనది

23/85 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

24/86 ప్రతిపాదన ఆమోదించడమైనది
దిః19-06-07న సదరు అంశమును మొదటి అంశముగా చర్చించటమైనది

25/87 ప్రతిపాదన ఆమోదించడమైనది.

26/88 ప్రతిపాదన ఆమోదించడమైనది.

27/89 ప్రతిపాదన ఆమోదించడమైనది.

28/90 ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వమును కోరుతూ తీర్మానించడమైనది.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.20-06-2007 బుధవారము ఉదయం గం.10.30ని॥లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

***

ది.20-06-2007 ఉదయం గం.10.30ని॥లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులందరూ హాజరైనారు :

1. శ్రీ కలపాల అంబేద్కర్, 2. శ్రీమతి తాడి శకుంతల, 3. శ్రీ మాగంటి వెంకట నరసింహరావు,
4. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు, 5. శ్రీమతి కోళ్ళ సుధారాణి, 6. శ్రీమతి సామంతపూడి నరసరాజు,
7. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి, 8. శ్రీ దోనేపూడి శంకర్, 9. శ్రీ శిష్ట్లా రామలింగమూర్తి,
10. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని.

<u>కో-ఆప్టెడ్ సభ్యులు</u> : శ్రీ సంపర రామ్మోహన రావు, శ్రీ కోరాడ విజయ కుమార్, శ్రీమతి చలపాటి లలితాదేవి, శ్రీమతి కడియం చారమ్మ మరియు

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u> : నలుగురు సభ్యులు హాజరు కాలేదు.

సభకు మేయరు గారు శ్రీమతి మల్లిక బేగం అధ్యక్షత వహించినారు

29/91 JNNURM నిధుల నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది

30/92 ఇండో - జర్మనీ మైత్రీ ప్రాంగణముగా నామకరణము చేయుటకు ఆమోదిస్తూ తీర్మానించడమైనది

31/93 నిబంధనలకు లోబడి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

32/94 కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

33/95 నిబంధనలకు లోబడి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

34/96 & 61/123 64/126 డిప్యూటి మేయర్ గారి అధ్యక్షతన అన్ని పార్టీ ఫ్లోర్ లీడర్లు, నీటి సరఫరా అభివృద్ధి కమిటి చైర్మన్ శ్రీ పొట్లూరి శివసాయి ప్రసాద్ గారు మరియు శ్రీ సామంతపూడి నరసరాజు గారు, శ్రీ నూకల నాగేశ్వర రావు గారు, శ్రీ వెంకట సత్యనారాయణ గారు, శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి గార్లతో సమావేశము ఏర్పాటుచేసి తదుపరి కౌన్సిల్ నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

పై అంశము నందు టిడిపి సభ్యులు మరియు స్వతంత్ర్య సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీ సిహెచ్ బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా శ్రీ దోనేపూడి కాశీనాద్ 23వ వార్డు మెంబర్ గారు బలపర్చినారు.

1) <u>సవరణ తీర్మానము</u>: ఇళ్ళకు నీటి మీటర్లు పెట్టరాదని కౌన్సిల్ ఏకగ్రీవముగా చేసిన తీర్మానాన్ని అమలు చేయాలని, ఇళ్ళకు పెట్టిన నీటి మీటర్లను తొలగించాలని, కమర్షియల్ భవనాలకు నీటి మీటర్ల రేట్లు తగ్గించాలని తీర్మానించడమైనది.

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా సవరణకు అనుకూలముగా 13 మంది సభ్యులు, వ్యతిరేకముగా 21 మంది సభ్యులు ఓటు చేసినారు.

కావున పై సవరణ తీర్మానము వీగిపోయినదని ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినదనియూ సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీ పి .గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబర్ గారు బలపర్చినారు.

2) సవరణ తీర్మానము: నగరములోని కమర్షియల్ కనక్షన్స్ కొరకు ఏర్పాటు చేసిన మీటర్లపై సమీక్ష జరిపి రేట్లు తగ్గించాలని రెసిడెన్షియల్ కనక్షన్స్‌కు మీటర్లు బిగించరాదు అని తీర్మానించడమైనది.

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా సవరణకు అనుకూలముగా 13 మంది సభ్యులు, వ్యతిరేకముగా 21 మంది సభ్యులు ఓటు చేసినారు .

కావున పై సవరణ తీర్మానము వీగిపోయినదని ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినదనియూ సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

పై రెండు సవరణ తీర్మానములు వీగిపోయినవనియూ ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినదనియూ సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

35/97 ట్రాఫిక్ కమిటీకి రిఫర్ చేయడమైనది

36/98 ప్రతిపాదన ఆమోదించడమైనది

37/99 లే-అవుట్ స్థలాలు గుర్తించి అన్యాక్రాంతము కాకుండా కాంపౌండ్‌వాల్స్ నిర్మించుటకు తగు చర్యలు వెంటనే చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

38/100 ప్రస్తుతం వున్న శానిటరీ డివిజన్లును కొనసాగించవలసినదిగా తీర్మానించడమైనది.

39/101 ప్రతిపాదన ఆమోదించడమైనది

40/102 ప్రతిపాదన ఆమోదించడమైనది

41/103 పరిశీలించి కమీషనరు గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది

42/104 పరిశీలించి కమీషనరు గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది

43/105 ప్రతిపాదన ఆమోదించడమైనది

44/106 ప్రతిపాదన ఆమోదించడమైనది

45/107 ప్రతిపాదన ఆమోదించడమైనది

46/108 ప్రతిపాదన ఆమోదించడమైనది

47/109 ప్రతిపాదన ఆమోదించడమైనది

48/110 ప్రతిపాదన ఆమోదించడమైనది

49/111 ప్రతిపాదన ఆమోదించడమైనది

50/112 పరిశీలించి కమీషనరు గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది

51/113 పరిశీలించి కమీషనరు గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది

52/114 ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటికి రిఫర చేయడమైనది.

53/115 పరిశీలించి కమీషనరు గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది

54/116 పున: పరిశీలించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది

55/117 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

56/118 రికార్డు చేయడమైనది

57/119 రికార్డు చేయడమైనది

58/120 రికార్డు చేయడమైనది

59/121 ప్రతిపాదన ఆమోదించడమైనది

60/122 అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది

61/123 ఈ తీర్మానం 34/96లో ఉంచడమైనది

62/124 ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

63/125 ప్రతిపాదన ఆమోదించడమైనది

64/126 ఈ తీర్మానం 34/96లో ఉంచడమైనది

65/127 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

66/128 ప్రతిపాదన ఆమోదించడమైనది

67/129 ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీకి రిఫర్ చేయడమైనది

68/130 ప్రతిపాదన ఆమోదించడమైనది

69/131 నిబంధనలకు లోబడి తగు చర్యలు తీసుకొనుటకు తీర్మానించడమైనది

70/132 ప్రతిపాదన ఆమోదించడమైనది

సభాధ్యక్షుల వారు సభను సాయంత్రము గం.5.30ని॥లకు సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.